



ఖానాపురం: మండల కేంద్రంలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు, దుగ్గొండి: గిర్నిబావిలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, నెక్కొండ: మండల కేంద్రంలో సంబురాలు నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

# బీఆర్ఎస్ మేనిఫెస్టో అదుర్స్

- నియోజకవర్గంలో వెల్లువెత్తిన సంబురాలు
- పటాకులు కాల్చి పార్టీ శ్రేణుల వేడుకలు
- సబ్బండ వర్గాలకు అధిక ప్రాధాన్యం
- ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి

ఖానాపురం, అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ ఆదివారం ప్రకటించిన మేనిఫెస్టోలో సబ్బండ వర్గాలకు అధిక ప్రాధాన్యం కల్పించాడని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్ అన్నారు. ఈ మేరకు మండలకేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. రెండో బస్టాండ్ సెంటర్ నుంచి మొదటి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, పటాకులు కాల్చారు. అనంతరం రామస్వామీనాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ గెలుపుపై ఆశలు సన్నగిల్లడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, దాసరి రమేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### అందరికీ ఆమోదయోగ్యమైంది..

చెన్నారావుపేట: సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉందని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి మేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి సాధ్యమైన మేనిఫెస్టోను సీఎం కేసీఆర్ రూపొందించారని కొనియాడారు. ఈ మేనిఫెస్టోను స్వాగతిస్తూ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందులో ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలుకు సాధ్యమయ్యేలా ఉన్నాయన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

### పేదల సంక్షేమానికి పెద్దపీట

దుగ్గొండి: బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కంకణం కట్టుకొని మేనిఫెస్టో విడుదల చేసినట్లు జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు సంబురాలు నిర్వహించారు. రాష్ట్రంలోని పేదల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి మేనిఫెస్టో ప్రకటించారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలవడం ఖాయమన్నారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసేందుకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ తోకల నర్సింహారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జీలు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, శంకేసి కమలాకర్, తోటకూరి రాజు, రేవూరి సురేందర్‌రెడ్డి, భూంపెల్లి రజినీకర్‌రెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### పేదల పక్షాన నిలబడిన సీఎం కేసీఆర్

నర్సంపేట/నెక్కొండ: నిరుపేదల పక్షాన సీఎం కేసీఆర్ నిలబడ్డారని బీఆర్ఎస్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేటలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో వందకు పైగా సీట్లు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దమ్మున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారన్నారు. రైతులు, మహిళలు, పేదలు, యువత, సంక్షేమం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, రాయిడి కీర్తి దుష్యంత్‌రెడ్డి, రుద్ర మల్లీశ్వరీ ఓంప్రకాశ్, దార్ల రమాదేవి, దేవోజు తిరుమలా సదానందం, బానాల ఇందిరా రాంబాబు, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ ఇర్ఫాన్, రాయరాకుల సారంగం, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, రాజు పాల్గొన్నారు. నెక్కొండలోని అంబేద్కర్ కూడలిలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఎంపీపీ జాటోత్ రమేశ్, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు జరిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సూరం రాజిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్‌నబీ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావు, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, గుంటుక సోమయ్య, అన్నమనేని సంతోష్, మాదాసు రవి, మేకల వంశీ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం

నల్లబెల్లి: బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోపై మండలవ్యాప్తంగా సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. కేవలం ఎన్నికల్లో గెలుపొంది, ఆ తర్వాత ప్రజాభివృద్ధిని విస్మరించే కాంగ్రెస్, బీజేపీ మేనిఫెస్టోలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, కొత్తపెల్లి కోటిలింగాచారి, సర్పంచ్ ఎన్.రాజారాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీలు బానోత్ సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, నాయకులు గందె శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లి శివాజీ, పాండవుల రాంబాబు, మాలోత్ ప్రతాప్‌సింగ్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, సునావత్ వెంకన్న, గుగులోత్ సారయ్య, రవి పాల్గొన్నారు.



నల్లబెల్లిలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కరుణాకర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న సభ్యులు

### మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 15: ఇటీవల నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన బీఆర్ఎస్ దాసరిపల్లి గ్రామ అధ్యక్షుడు డాక్టర్ వల్లాల కరుణాకర్‌గౌడ్‌ను ఆదివారం దాసరిపల్లిలో గోప పొదుపు సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గోప సంఘం అధ్యక్షుడు వల్లాల శ్రీహరిగౌడ్, కంఠమహేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల అనిల్‌గౌడ్, కార్యదర్శి వల్లాల నరేశ్, డీఆర్డీఏ సైంటిస్ట్ వీరగోని సందీప్‌గౌడ్, లింగాల అనిల్, గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు వల్లాల శేఖరయ్యగౌడ్, కార్యదర్శి సుద్దాల శేఖరయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### రామవరం సర్పంచ్‌కు మాతృవియోగం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 15: సర్పంచ్‌ల ఫోరం నర్సంపేట మండల అధ్యక్షుడు, రామవరం సర్పంచ్ కొడారి రవన్న తల్లి సూరమ్మ(70) ఆదివారం ఉదయం మృతి చెందింది. ఈ మేరకు సర్పంచ్ కుటుంబాన్ని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జీలు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



కొడారి సూరమ్మ (ఫైల్)

## దేవీ శరన్నవరాత్రోత్సవాలు షురూ..



చెన్నారావుపేట: అమ్మవారికి పూజలు చేస్తున్న యువకులు

నర్సంపేట/చెన్నారావుపేట/నర్సంపేటరూరల్/నెక్కొండ, అక్టోబర్ 15: నియోజకవర్గంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. నర్సంపేటలోని వాసవీ కల్యాణ మండపంలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం అమ్మవారికి భక్తులు విశేష పూజలు అందించారు. చెన్నారావుపేటలోని సిద్ధేశ్వరాలయంలో ఉప సర్పంచ్ కంకల మాధవి–మల్లయ్య దంపతులు అమ్మ వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు మఠం భిక్షపతి, సాయి, గణేశ్ భ్రమరాంబ అమ్మవారిని మొదటిరోజు బాలాత్రిపురసుందరిగా అలంకరించారు. నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి, ముత్తోజిపేట, మాదన్నపేట, గురిజాల, ముగ్దుంపురం, లక్నేపల్లిలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెక్కొండలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని బాలాత్రిపురాసుందరీదేవిగా అలంకరించి పూజలు చేశారు.

## 'పార్టీ గెలుపులో క్రియాశీలకంగా పనిచేయాలి'

దుగ్గొండి, అక్టోబర్ 15: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడంలో యువజనులు క్రియాశీలకంగా పని చేయాలని పార్టీ డివిజన్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ సూచించారు. దేశాయిపల్లిలో ఆదివారం బీఆర్ఎస్ యూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ గతంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నర్సంపేట డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసి ప్రగతిపథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ శ్రేణులు గడపగడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో దుగ్గొండి ఎంపీటీసీ మోర్తాల రాజు, సర్పంచ్ పాశం పోశాలు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కుడుతాల రాజీరు, ఎస్ఎంసీ చైర్మన్ కందికొండ రాజు, యూత్ అధ్యక్షుడు చల్ల కిషన్‌పాల్గొన్నారు.



రాజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న ఊడుగుల ప్రవీణ్‌గౌడ్

## 'సమన్వయంతో పని చేసి పెద్దిని గెలిపిద్దాం'

నల్లబెల్లి, అక్టోబర్ 15: బీఆర్ఎస్ శ్రేణులంతా సమన్వయంతో పని చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ పిలుపునిచ్చారు. నందిగామలో ఆదివారం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రచారాస్త్రాలుగా వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, గ్రామ అధ్యక్షుడు ఏరుకొండ రాములు, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీలు బానోత్ సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జీలు ఇంగ్లి శివాజీ, ప్రతాప్‌సింగ్, మోహన్‌రెడ్డి, నాయకుడు నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## 'ఆర్టీసీకి ఎక్కువ ఆదాయం వచ్చేలా కృషి చేయాలి'

నర్సంపేట, అక్టోబర్ 15: పండుగల సందర్భంగా ఆర్టీసీ నర్సంపేట డిపోకు ఎక్కువ ఆదాయం వచ్చేలా సిబ్బంది కృషి చేయాలని డిపో మేనేజర్ ప్రసున్న లక్ష్మి కోరారు. నర్సంపేట ఆర్టీసీ డిపోలో గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ జెండాను ఆదివారం ఆమె ఆవిష్కరించారు. ప్రస్తుతం జెండా ఆవిష్కరణ ముఖ్య ఉద్దేశం వంద రోజుల చాలెంజ్ అని తెలిపారు. ఈ నెల 15 నుంచి జనవరి 22 వరకు బతుకమ్మ, దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగలకు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.